మంగళ వారం
31-10-2023
సంపుటి - 08,
సంచిక - 375
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# మేం తలచుకుంటే దుమ్ము కూడా మిగలదు

## ప్రజాశీర్వాద సభల్లో సీఎం కెసిఆర్ విమర్శలు




ఎన్నికల్లో ఆగమాగం కావద్దు ❑ ఆలోచించి ఓట్లు వేయాలి ❑ పదేళ్లలో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో చూడాలి ❑ కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాల కొలిమి తప్పదు ❑ నిజాంసాగర్‌ను నిండా ముంచినోళ్లను నమ్మొద్దు ❑ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడు దారుణం 2వ పేజీలో...

## ఎన్నికల వేళ చేరికలకు మాస్టర్ ప్లాన్



- నాగం, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఆహ్వానం
- కాంగ్రెస్‌లో అవమానాలతో బిఆర్ఎస్‌లో చేరిక
- అధినేతలతో నేరుగా చర్చించిన నాగం, విష్ణువర్ధన్ రెడ్డి

**హైదరాబాద్,అక్టోబర్ 30 (సమ సమాజం):** తెలంగాణ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కొత్త వ్యూహంతో దూసుకెళ్తోంది. ఓ వైపు ముమ్మరంగా ప్రచారం చేస్తూనే, మరో వైపు ఇతర పార్టీల అసంతృప్తులను తమ పార్టీలో చేర్చుకునే దానిపై దృష్టి పెట్టారు. తాజాగా నాగం జనార్దన్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిలను పార్టీలోకి చేర్చుకోవడంలో వ్యూహం 4వ పేజీలో...

## ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం




- ఎన్నికల ప్రచారంలో ఉండగా కత్తితో దాడి
- దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఘటన
- మెరుగైన చికిత్సకై సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలింపు
- దాడి ఘటనలో కేసు నమోదు
- ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోండి
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన గవర్నర్
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశం

3వ పేజీలో...

## దాడికి నాకు సంబంధం లేదు


- నాపై బురదజల్లే ప్రయత్నం జరుగుతోంది
- కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిపై ఎమ్మెల్యే రఘునందన్‌రావు



**హైదరాబాద్,అక్టోబర్ 30 (సమ సమాజం):** ఎంపీ కొత్త ప్రభాకర్?రెడ్డిపై జరిగిన దాడికి తానే కారణమని జరుగుతోన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఎమ్మెల్యే రఘునందన్?రావు పేర్కొన్నారు. అనవసరంగా తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్?ఎస్? సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు పెట్టి, తప్పుడు ప్రచారాలు చేసి.. బట్టకాల్చి తన మీద పడేయాలని చూస్తున్నారన్న ఆయన.. పోలీసులు విచారణ చేస్తున్నారని, నిజానిజాలు తెలుస్తాయని స్పష్టం చేశారు. ఈ ఘటనతో తనకు గానీ, తమ పార్టీకి గానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. దాడికి తానే కారణమని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు. అనవసరంగా తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే తప్పు చేసిన వాళ్లు తమ పార్టీ కార్యకర్తలైతే స్వయంగా తానే తీసుకొచ్చి పోలీసులకు అప్పగిస్తానన్నారు. బీఆర్?ఎస్? సోషల్ మీడియాలో 4వ పేజీలో...

## పదమూడుకు చేరిన రైలు ప్రమాద మృతుల సంఖ్య

- ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 50 మంది క్షతగాత్రులు
- రైలు ప్రమాద బాధితులను పరామర్శించనున్న సీఎం జగన్

**అమరావతి,అక్టోబర్ 30 (సమ సమాజం):** విజయనగరం రైలు ప్రమాద ఘటన గురించి తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఇవాళ ఘటనా స్థలానికి వెళ్లనున్నారు. ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకుని.. అక్కడి నుంచి ప్రమాదం జరిగిన ప్రాంతానికి హెలికాప్టర్‌లో చేరుకుంటారు. అటు నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల పరామర్శకు సీఎం వైయస్ జగన్ వెళ్తారు. విజయనగరం జిల్లాలో కంటాకపల్లి వద్ద ఆదివారం ఘోర రైలు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. నెమ్మదిగా వెళ్తున్న పలాస ప్యాసింజర్ రైలును వెనక నుంచి రాయఘడ ప్యాసింజర్ రైలు వేగంగా వచ్చి 4వ పేజీలో...

## మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

- ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదు
- నవంబర్ 1న మూడో జాబితా విడుదల
- తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,అక్టోబర్ 30 (సమ సమాజం):** మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామని.. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటు లేదంటూ తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని బీజేపీ ఖండిస్తుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి.. మూడో జాబితాపై క్లారిటీ ఇచ్చారు. నవంబర్ 1వ తేదీన బీజేపీ అభ్యర్థుల మూడో జాబితా విడుదల చేస్తామన్నారు. నవంబర్ 1న జేపీ నడ్డా ఆధ్వర్యంలో బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మీటింగ్ జరుగుతుందని.. సీఈసీ మీటింగ్ తర్వాత అభ్యర్థుల ప్రకటన ఉంటుందని తెలిపారు. అందరి అభిప్రాయాలి స్వీకరించాకనే%ాా% అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. జనసేనతో పొత్తుపై చర్చలు జరుగుతున్నాయని.. జనసేన పార్టీ ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ అంటూ తెలిపారు. అభ్యర్థుల ప్రకటనతోపాటు.. ఒకేసారి.. సమగ్రమైన మ్యానిఫెస్టో విడుదల చేస్తామని.. అందరి కోసం మ్యానిఫెస్టోపై కసరత్తు జరుగుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో నివురుగప్పిన నిప్పులా యువత అసంతృప్తితో రగిలిపోతున్నారని.. కేటీఆర్ పగటి కలలు కంటున్నారంటూ కిషన్ రెడ్డి 4వ పేజీలో...

## ఎన్నికల్లో పోటీకి దూరంగా టిజెఎస్

- కాంగ్రెస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తాం
- కోదండరామ్‌తో రేవంత్, ఠాక్రేల భేటీ
- తెలంగాణకు పట్టిన చీడపీడ వదలాలి
- కోదండరామ్ సహకారం అవసరం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- టీజేఎస్ కార్యాలయంలో కోదండరాంతో సమావేశం



**హైదరాబాద్, అక్టోబర్ 30 (సమ సమాజం):** వచ్చే ఎన్నికల్లో పోటీకి తెలంగాణ జనసమితి దూరంగా ఉండనుంది. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలని ఆయన నిర్ణయం తీసుకు న్నారు. నాంపల్లిలోని తెలంగాణ జనసమితి కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ 4వ పేజీలో...

## రైలు ప్రమాదంలో ఇద్దరు లోకోపైలట్లు, గార్డు మృతి



**విజయనగరం,అక్టోబర్ 30 (సమ సమాజం):** విజయనగరం జిల్లా కంటకాపల్లి రైలు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతున్నది. ఇప్పటి వరకు 15 మంది మరణించగా, మరో 100 మందికిపైగా గాయపడ్డారు. సహాయక బృందాలు 13 మృతదేహాలను వెలికితీశాయి. వారిలో 4వ పేజీలో...

# హామీలు సరే..నిధుల సంగతేంది?

తెంగాణలో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పోటీలు పడి ఎన్నికల హామీలు గుప్పించాయి. ప్రధానంగా రైతులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని హామీలు ప్రకటించాయి. ఈ రెండు పార్టీలూ ఆ వర్గాల ఓట్లపైనే ఆశలు పెట్టుకున్నాయి. వీరి కోసం ప్రకటించిన హామీలకు వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ఈ రెండు పార్టీలు ప్రధానంగా ప్రస్తావించిన రైతుబంధు పథకాన్నే చూస్తే.. ఈ ఏడాది అంటే 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.15,075 కోట్లను బ్జడెట్‌లో కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. ప్రస్తుతం ఎకరానికి ఏడాదికి రూ.పది వేలు చొప్పున రైతులకు రైతుబంధు ఇస్తోంది. ఇదే హామీ విషయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తామని ప్రకటించింది. అంటే ప్రస్తుతం ఇస్తున్నట్లుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు బంధు అమలు చేయాలంటే దాదాపు రూ.22 వేల కోట్లు కావాలి. అదే బీఆర్ఎస్ మాత్రం వచ్చే ఐదేళ్లలో సాయాన్ని రూ.16వేల కోట్లకు పెంచుతామని హామీ ఇచ్చింది. ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి మాత్రం రూ.12వేలు చేస్తామని ప్రకటించింది. ఇలా పెంచేందుకు దాదాపు రూ.18వేల కోట్లకు బ్జడెట్ పెంచాల్సి ఉంటుంది. ఈ లెక్కన రైతుబంధు విషయంలో ఆయా పార్టీలు అధికారంలోకి వచ్చే దాన్ని బట్టి ప్రస్తుతం కేటాయిస్తున్న బ్జడెట్ కంటే అధికంగా రూ.3 నుంచి 7వేల కోట్లు అవసరమవుతాయని స్పష్టంగా తెలుస్తోంది. కాబట్టి, కాంగ్రెస్, బీఆర్ఎస్ మేనిఫెస్టోల ఆధారంగా ఏ మేరకు నిధులు అవసరం అవుతాయో ఇప్పటికే కొన్ని అంచనాలున్నాయి. ఇప్పుడున్న రాష్ట్ర బ్జడెట్ 2023-24 సంవత్సరానికి ప్రతిపాదించిన రూ.2.90 లక్షల కోట్లకు అదనంగా మరో రూ.90వేల కోట్లు అవసరం అవుతాయి. అంత బ్జడెట్ ఎక్కడి నుంచి తీసుకువస్తారనేది అసలు ప్రశ్న. దీనికి సంబంధించి సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉంది. ఇక, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా ఫించన్ని రూ.2,016ను రూ.4,000కు పెంచుతామని ప్రకటించింది. ఆసరా పింఛన్ల అర్హత వయసును ప్రభుత్వం 57 ఏళ్లకు తగ్గించింది. దీని ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా 53,09,474 మంది పింఛనుదారులున్నారు. ప్రస్తుతం దీని కోసం ఏటా పెడుతున్న ఖర్చు రూ.11,628 కోట్లు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలో భాగంగా లెక్కలు వేసుకుంటే రూ.21,237కోట్లు కావాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ మాత్రం ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి పింఛన్లు రూ.3,016కు పెంచుతామని ప్రకటించింది. తర్వాత నాలుగేళ్లలో రూ.5,00 ఏటా పెంచుతూ రూ.5,016 చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ఇప్పటికిప్పుడు వచ్చే ఏడాది నుంచి బ్జడెట్‌లో రూ.16,013 కోట్లు కేటాయించాల్సి ఉంటుంది. వికలాంగుల పింఛన్లు మరో రూ.1000 పెంచుతామని కూడా పార్టీలు ప్రకటించాయి. కాబట్టి దానికి అదనపు నిధులు అవసరం. మహాలక్ష్మి పథకం కింద కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ప్రకటించింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ ధర రూ.500కు తగ్గించడం వంటి హామీలున్నాయి. ఈ హామీలు అమలు చేయాలంటే రూ.5-6వేల కోట్లు అవసరం అవుతాయి. వీటన్నిటి దృష్ట్యా, పార్టీలు ప్రకటిస్తున్న హామీలు అమలు చేయాలంటే ఆర్థికంగా పెద్దఎత్తున భారం పడటం ఖాయం. అధికారంలోకి రావాలనే కాంక్షతో హామీలు ఇస్తున్నారే తప్ప ఆదాయం ఎలా వస్తుందనేది ఆలోచన చేయడం లేదని అనిపిస్తోంది. ఇప్పటికే ఎఫ్ఆర్బీఎం

పరిమితులు దాటుకుని అప్పులు చేశారు. కొత్త పథకాలు తీసుకువచ్చినా, కొత్త పథకాలు ప్రవేశపెట్టిన అప్పులు మరింత చేయాల్సి ఉంటుంది. ఓటర్లను ఆకర్షించేందుకు ఒకరు ఒక పథకం ప్రకటిస్తే.. మరొక పార్టీ దానికి మరింత హంగులు అద్ది ప్రకటిస్తోంది. ఉదాహరణకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించింది.ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర రూ.955గా తెలంగాణలో ఉంది. రూ.455 సబ్సిడీని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే భరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. తర్వాత బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలో ఏకంగా గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని చెప్పింది. ఇలా ఒకరు ఒక పథకం ప్రకటిస్తే.. దాన్ని మరింతగా పెంచి మరొక పార్టీ ప్రకటించడం ఆనవాయితీగా మారింది.నిపుణుల అంచనా ప్రకారం దళితబంధు, బీసీ బంధు వంటి పథకాల కింద లబ్దిదారులందరికీ ఒకేసారి ఇవ్వాలనుకుంటే రూ.2.50లక్షల కోట్లు కావాలి. ఈ ఏడాది ఆర్థిక లోటు రూ.38,235 కోట్లుగా ఉంది. ఈ పరిస్థితుల్లో నీటి పారుదల ప్రాజెక్టులు, ఇతరత్రా ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తూనే కొత్త పథకాలకు నిధులు కేటాయించాలి. కేవలం రూ.4,882 కోట్ల రెవెన్యూ మిగులుతో రూ.లక్ష కోట్ల విలువైన పథకాలను ఏ విధంగా అమలు చేస్తుందనేది ప్రభుత్వం చెప్పాలి. అంతిమంగా అప్పులు చేసి పథకాలు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు తెలంగాణ రాష్ట్ర బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల 80 వేల కోట్లకు పెంచాల్సి ఉంటుంది. రైతుబంధు, ఆసరా పింఛన్లు, దళితబంధు, బీసీ బంధు సహా ప్రస్తుతం ప్రకటించిన హామీలను లెక్కగడితే ఈ అంచనా వచ్చింది. మరి ఈ లోటును ప్రభుత్వం ఎలా అధిగమిస్తుంది? ఒకటి అప్పులు చేయాలి..రెండు ప్రజలపై పన్నుల భారం మోపాలి. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా ప్రభుత్వం అప్పులు చేసింది. కాబట్టి ఎవరు అధికారంలోకి వచ్చినా పన్నుల భారం కచ్చితంగా ప్రజలపై ఉంటుందని దీనిని బట్టి అర్థమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో సొంత పన్ను ఆదాయం ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.1.31 లక్షల కోట్ల అంచనాగా ఉంది. ఇది కేవలం అంచనా మాత్రమే. పూర్తిగా వసూలు అవుతుందన్న గ్యారెంటీ లేదు. ఈ నిధులు జీతాలకే సరిపోవు. అలాంటప్పుడు పథకాలకు నిధులు కావాలంటే అప్పులు, పన్నులు, రుణాలపై ఆధారపడాలి. ఇది ప్రజలపై భారం మోపడమే. ప్రభుత్వాలు ఒకచేత్తో పెడుతూ.. మరో చేత్తో లాక్కొంటున్నట్లుగా ఉంది. ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ఇప్పుడున్న బ్జడెట్‌ను రెండింతలు చేయాలి...మరి దీనికి తగ్గట్టుగా ఆదాయం రెండింతలు చేయగలరా? ఈ ప్రశ్న రాజకీయ పార్టీలు వేసుకుని హామీలు గుప్పిస్తే బాగుండేది!!

# ప్రభుత్వ విజయాలే గెలుపు అస్త్రాలుగా సాగిపోతున్న బఘేల్!



**రాయపూర్ ,అక్టోబర్ 30 (సమ సమాజం)::** గిరిజనుల ప్రాబల్యం కలిగిన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని 90 శాసనసభ స్థానాలకు రెండు దశలుగా ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ ఏడున 20 స్థానాకు, 17న మిగిలిన 70 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది.ఐతే, పోలింగ్ తేదీ సమీపిస్తున్నప్పటికీ ప్రచారం ఇంకా ఊపందుకోలేదు. బీజేపీ, కాంగ్రెస్ ప్రధానంగా బరిలో ఉండగా.. ఆమ్‌ఆద్మీ పార్టీ రెండోసారి తన అదృష్టం పరీక్షించుకుంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రమణ్ సింగ్ నాయకత్వంలోని బీజేపీ సవాలు విసురుతోంది. రమణ్ సింగ్ 2003 నుంచి 2018 వరకు ముఖ్య మంత్రిగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రధానంగా అవినీతినే అస్త్రం అధికార కాంగ్రెస్ మీద ప్రయోగిస్తోంది. కాగా, హస్తం పార్టీ మాత్రం సంక్షేమ పథకాలు, ఉద్యోగ, ఉపాధి కల్పనలను నమ్ముకుంది. తిరిగి అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం పునరుద్ఘాటించారు. నిరుద్యోగ యువత ఖాతాల్లో నేరుగా రూ.2,500 జమ చేస్తామని...ఇందుకోసం రూ.250 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. ఈ ఐదేళ్లలో తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ముఖ్యమంత్రి బఘేల్ ప్రజలకు వివరిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) విడుదల చేసిన గణాంకాలప్రకారం ..నిరుడు నవంబరులో రాష్ట్రంలో నిరుద్యోగ రేటు కేవలం 0.1 శాతం మాత్రమే. ఇది దేశంలోనే అత్యల్పం. అదే నెలలో దేశంలో సగటు నిరుద్యోగ రేటు 8.2 శాతంగా నమోదైంది. మరోవైపు, ఛత్తీస్‌గఢ్ మాతృ రాష్ట్రం మధ్యప్రదేశ్‌లో నిరుద్యోగ రేటు 6.2 శాతంగా ఉండటం గమనార్హం. ఈ గణాంకాలనే కాంగ్రెస్ తన ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకుంటోంది. పట్టణ-గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సమతూకం చేసేందుకు, నూతన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల ఫలితంగానే నిరుద్యోగం తక్కువగా ఉందని తెలిపింది. కోవిడ్ సమయంలో దేశంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా 2020 ఏప్రిల్‌లో దేశంలో నిరుద్యోగ రేటు అత్యధిక స్థాయికి అంటే 23.5శాతానికి కి పెరిగింది. ఆ సమయంలో సైతం ఛత్తీస్ఘర్‌లో 3.4శాతం నిరుద్యోగ రేటు మాత్రమే నమోదైందని సీఎంఐఈ తెలిపింది. కోవిడ్, లాక్‌డౌన్ కారణంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నప్పటికీ వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలలో ఛత్తీస్‌గఢ్ అగ్రస్థానంలో నిలిచిందని ఆ సమయంలో ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ ప్రశంసించారు. రాష్ట్రంలో పెరిగిన వరి సాగు కారణంగా ఆహార ధాన్యాల నిల్వలు పెరిగాయని, ఈ పరిణామం దేశ ఆర్థిక వ్యవస్థకు ఉపకరించిందని ఆయన చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి దేశంలోనే అతి తక్కువగా ఛత్తీస్‌గఢ్‌లో 0.8శాతం నిరుద్యోగ రేటు నమోదైంది. నిరుద్యోగ అలవెన్సు పథకం కింద 12వ తరగతి ఉత్తీర్ణులైన, కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.5 లక్షల కంటే తక్కువగా ఉన్న 18-35 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగులకు నెలకు రెండున్నర వేల రూపాయల అలవెన్సు అందజే స్తోంది. రాష్ట్రంలో నమోదైన 1.29 లక్షల మంది నిరు ద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో అలవెన్సులు జమ అవుతు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామ కాల కోసం శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తోంది.2019 సెప్టెంబర్ నుంచి ఛత్తీస్‌గఢ్ లో నిరుద్యోగం తక్కువగానే ఉంటోంది. అంతకుముందు రమణ్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ రేటు అత్యధికంగా 22.2 శాతంగా ఉంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో ఓసారి పరిశీలిస్తే?రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం, రుణమాఫీలు, కనీస మద్దతు ధరల అమలు కారణంగా నిరుద్యోగం తగ్గిపోయిందని కాంగ్రెస్ తెలిపింది. వ్యవసాయం ద్వారా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. రాష్ట్రంలో రైతుల సంఖ్య 15 లక్షల నుంచి 26 లక్షలకు పెరిగింది. ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించి గిరిజనుల నుంచి 65 రకాల అటవీ ఉత్పత్తులు కొనుగోలు చేసింది. తద్వారా వారికి ఆర్థిక స్వావలంబన చేకూరింది. అంతేకాక తునికాకు సేకరణ ధరను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచింది. మత్స్య పరిశ్రమకు, లక్క ఉత్పత్తికి వ్యవసాయ హోదా కల్పించింది. సంప్రదాయ వృత్తులు నిర్వహించే వారికి, చేనేత కళాకారులకు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించింది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం జరిపింది. గోధన్ న్యాయ యోజనను విస్తరించింది. ఈ పథకం కింద గో మూత్రం కొనుగోలును ప్రారంభించింది. గ్రామీణ పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి వాటిలో ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పింది. ఐదు వేల మందికి పైగా నిరుద్యోగ ఇంజినీర్లను నమోదు చేసి, వారిలో 1,500 మందికి రూ.200 కోట్ల విలువైన పనులు కల్పించింది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించింది. అదే విధంగా రాష్ట్రంలోని అడవుల ద్వారా 14 లక్షల కుటుంబాలకు పనులు కల్పించింది.

# ముస్లింలపై ప్రయాణ నిషేధాన్ని పునరుద్ధరిస్తానన్న ట్రంప్

**వాషింగ్టన్, అక్టోబర్ 30 (సమ సమాజం):** తాను మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ముస్లిం దేశాల నుంచి పౌరుల రాకపోకలపై నిషేధాన్ని పునరుద్ధరిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రిపబ్లికన్ యూదు కూటమి వార్షిక సమావేశంలో శనివారం ఆయన ప్రసంగిస్తూ.. 'ప్రయాణ నిషేధం మీకు గుర్తుందా? నేను రెండోసారి అధ్యక్షుడినైన తొలి రోజే ఆ నిషేధాన్ని తిరిగి పునరుద్ధరిస్తా. మన దేశంలో బాంబు పేలుళ్లను ఇష్టపడే వ్యక్తులు మన దేశంలోకి ప్రవేశించాలని మ నం కోరుకోవద్దు. అందుకే ఈ నిషేధం. గతంలో మా ప్రభుత్వ యంత్రాంగం తీసుకొచ్చిన ఈ చర్య అద్భుత విజయం సాధించింది. నా హయాంలో ఒక్క దుర్ఘటన జరగకపోవడానికి చెడు వ్యక్తులను దేశంలోకి అనుమతించకపోవడమే కారణం' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్, లిబియా, సోమాలి యా, సిరియా, యెమెన్, ఇరాక్, సూడాన్ వంటి దేశాలకు చెందిన పౌరులు అమెరికాలో అడుగు పెట్టకుండా ట్రంప్ తన హయాంలో ఆంక్షలు విధించారు. ట్రంప్ ప్రకటనను శ్వేతసౌధం తప్పుప ట్టింది. ఇస్లోమోఫోబియాకు వ్యతిరేకంగా అధ్యక్షుడు బైడెన్ చర్యలు తీసుకున్నారని, ఇదే విధానాన్ని కొనసాగిస్తారని శ్వేతసౌధం అధికార ప్రతినిధి ఆండ్రూ బేట్స్ వెల్లడించారు. కాగా, వచ్చే ఎన్నికల్లో ట్రంప్ విజయం సాధిస్తే ఆ నాలుగేళ్లు 'గందరగోళం, కక్ష సాధింపులు, నాటకాలతో సాగుతుంది. ఆ పరిస్థితి అమెరికాకు ప్రమాదకరం' అని రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న నిక్కీ హేలీ లాస్ వెగాస్‌లో జరిగిన యూదు రిపబ్లికన్ల సమావేశంలో పేర్కొన్నారు.

# మేం తలచుకుంటే దుమ్ము కూడా మిగలదు



**నిజామాబాద్,అక్టోబర్ 30 (సమ సమాజం):** ఓటు ఒక బ్రహ్మాస్త్రం అని దాన్ని సరైన పద్ధతుల్లోనే వాడితేనే మన తలరాత మారుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గత పదేళ్లో తెలంగాణ ఎలా అభివృద్ధి చెందిందో మీ కళ్లముందే ఉందని అన్నారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే మళ్లీ కష్టాల కొలిమిలో పడతామని హెచ్చరించారు. దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. నిజామాబాద్ జిల్లాలో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అసెంబ్లీకి మూడోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు వచ్చినప్పుడు అనే పార్టీలు వస్తాయి.. అనేక మంది నాయకులు అనేక మాటలు చెప్తారు. కానీ ఆలోచన చేసి ఓటు వేయాలి. ఆగమాగం కావొద్దు. సొంత విచక్షణతో ఓటు వేయాలి. ఎవరో చెప్పారు అని ఓటేస్తే పరిస్థితి ఉల్టాపల్టా అవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. పదేండ్ల కింద మన పరిస్థితి ఎలా ఉండే.. ఇవాళ ఎలా ఉందో ఆలోచించి ఓటు వేయాలని కేసీఆర్ సూచించారు. జుక్కల్ నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతం.. కారు చీకటి, మంచినీళ్లు, సాగునీళ్లు లేవు. దూర ప్రాంతాలకు వలసపోయిన పరిస్థితి. రైతులు అప్పులు కట్టలేక, బోర్లు వేయలేక ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి. అవన్నీ మనం చూశాం. నేను 27 బోర్లు వేస్తేకానీ నీళ్లు రాలేదు. అలాంటి బాధలు మనం అనుభవించాం అని కేసీఆర్ గుర్తు చేశారు. ఇవాళ తెలంగాణలో మిషన్ కాకతీయ కింద చెరువులను బాగు చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టుకున్నాం. ప్రాజెక్టుల ద్వారా నీళ్లు తెచ్చుకుంటున్నాం. 100 ఏండ్ల కింద నిజాం రాజు నిజాం సాగర్ కట్టారు. సమైక్య పాలకుల రాజ్యంలో నిజాంసాగర్ ఎండిపోయింది. మన బాధలు ప్రపంచానికి తెలియాలని ఎండిపోయిన నిజాం సాగర్‌లోనే తెలంగాణ ఉద్యమం మీటింగ్ పెట్టుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. ఇలా ఎన్నో బాధలు పడ్డ తర్వాత 2000లో ఉద్యమానికి శ్రీకారం చుడితే.. 2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తు కలిసిందని కేసీఆర్ గుర్తు చేశారు. 2004లో కాంగ్రెస్ తెలంగాణకు డోఖా చేసింది. అప్పుడే తెలంగాణ ఇస్తే బాగా బాగుపడేవాళ్లం. 14 ఏండ్లు పోరాటం చేయాల్సి వచ్చింది. దగా చేశారు. నేనే నడుం కట్టి కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా అని ప్రకటన చేసి ఆమరణ దీక్ష చేపడితే దిగివచ్చి ప్రకటన చేశారు. మళ్లీ ఇబ్బందులు పెట్టారు. తర్వాత ఉద్యమం చేస్తే దిగివచ్చి తెలంగాణ ఇచ్చారని కేసీఆర్ తెలిపారు. ఒకదాని తర్వాత ఒక సమస్యను పరిష్కారం చేసుకుంటూ వచ్చామని కేసీఆర్ స్పష్టం చేశారు. జుక్కల్‌లో మంచినీళ్ల బాధలు చూశాం. కానీ ఇవాళ మిషన్ భగీరథతో మంచినీళ్లు ఇస్తున్నాం. ఈ పథకం విజయవంతం జరుగుతోంది. మంచి మంచి కార్యక్రమాలు చేసుకున్నాం. కాబట్టి మంచిచెడ్డలను ఆలోచించి ఓట్లు వేయాలి తప్ప ఆగమాగం వేయొద్దు. షిండే అద్భుతమైన మంచి మనిషి, ప్రేమగా ఉండే మనిషి. తన వద్దకు ఎప్పుడొచ్చినా.. వ్యక్తిగతమైన పని అడగలేదు. మాది వెనుకబడ్డ ప్రాంతం అని ప్రాజెక్టుల, నీళ్లు అడిగారు అని కేసీఆర్ గుర్తు చేశారు. మరో గొప్ప వ్యక్తి బీబీ పాటిల్ ఎంపీ ఉన్నారని కేసీఆర్ తెలిపారు. పాటిల్ కంటే ముందు చాలా మంది ఎంపీలు అయ్యారు. ఎవ్వడు ఏ పని చేయలేదు. పాటిల్ ఆధ్వర్యంలో హైవే రోడ్లు వచ్చాయి. ఇంకా వారు కృషి చేస్తున్నారు. ప్రజల రుణం తీర్చుకునేందుకు శ్రద్ధతో పని చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు అయితే రోడ్లు లేక డ్రోన్ ద్వారా మందులు అందించిన పరిస్థితులను చూశాం.. ఇప్పుడు చాలా వరకు బాధలు తీరాయి. జుక్కల్‌లో మంచి కార్యక్రమాలు జరిగాయి. మీరంతా త్రివేణి సంగమం లాంటి ప్రాంతంలో ఉన్నారు. మీలో చాలా ఎక్కువ మంది పాండురంగ భక్తులు ఉన్నారని కేసీఆర్ తెలిపారు. చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెదవలు సిద్దిపేట జిల్లా దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని సీఎం కేసీఆర్ నిప్పులు చెరిగారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డిని లక్షకుపైగా ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నాకు కొంచెం మనసు బాగా లేదు. కారణం ఏంటంటే మనం ప్రజల కోసం పని చేసుకుంటూ వెళ్తున్నాం. సమస్యలపై యుద్ధం చేస్తున్నాం. శత్రువులను సైతం ఇబ్బందిపెట్టలేదు. శ్రీనివాస్‌రెడ్డి ఎలా అయితే అజాతశత్రువుగా బాన్సువాడలో ఉంటరో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా రాష్ట్రంలో అలాగే ఉన్నాం. దురదృష్టం ఏంటంటే.. చాతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చాతగాని వెదవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారు. ఇంతకుముందే హైదరాబాద్‌కు తరలించారు. నేను జుక్కల్‌లో ఉన్నప్పుడే వార్త వచ్చింది. వాస్తవానికి అక్కడికి వెళ్లాలనుకున్నాను. అక్కడికి హరీశ్‌రావు, మిగతా మంత్రులు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణానికి ఇబ్బంది లేదు. మీ కార్యక్రమం ముగించుకొని రండి మీమంతా ఉన్నాం.. ప్రాణానికి ప్రమాదం లేదని చెప్పారు. భగవంతుడి దయతో అపాయం తప్పింది. కానీ, ఇది రాజకీయమా? అరాచకమా ? అంటూ ధ్వజమెత్తారు. ఈ చేతగాని దద్దమ్మలు, వెధవలు పని చేసే చేతగాక, ఎన్నికలు ఫేస్ చేసే దమ్ము లేక హింసకు, దాడులకు దిగజారుతున్నారు అని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. కత్తులు పట్టి మా అభ్యర్థుల మీద దాడి చేస్తున్నారు. కత్తి పట్టుకొని పొడవాలంటే ఇంత మందిమి ఉన్నాం.. మాకు చేతులు లేవా..? మొండిదో లండిదో మాకో కత్తి దొరకదా..? ఒక వేళ మాకు తిక్కనే రేగితే.. దుమ్ము దుమ్మే రేగాలి ఈ రాష్ట్రంలో. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాను. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దురదృష్టం ఏంటంటే.. చేతగాని దద్దమ్మ ప్రతిపక్ష పార్టీలు, చేతగాని వెధవలు సిద్దిపేట జిల్లాలో దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై కత్తిపోట్లు పొడిచి దారుణానికి పాల్పడ్డారని కేసీఆర్ మండిపడ్డారు. ఇంతకుముందే హైదరాబాద్‌కు తరలించారు. నేను జుక్కల్‌లో ఉన్నప్పుడే వార్త వచ్చింది. వాస్తవానికి అక్కడికి వెళ్లాలనుకున్నాను. అక్కడ హరీశ్‌రావు, మిగతా మంత్రులు ఉన్నారు. ప్రభాకర్‌రెడ్డి ప్రాణానికి ఇబ్బంది లేదని చెప్పారు. మీ కార్యక్రమం ముగించుకొని రండి మేమంతా ఉన్నాం.. ప్రాణానికి ప్రమాదం లేదని చెప్పారు. భగవంతుడి దయతో అపాయం తప్పింది. కానీ, ఇది రాజకీయమా? అరాచకమా..? అంటూ నిప్పులు చెరిగారు కేసీఆర్. పదేండ్లలో ఎన్నో ఎన్నికలు జరిగాయి.. ఎన్నడు మనం హింసకు దిగలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. ప్రజలు గెలిపిస్తే గెలిచినం.. చేతనైన కాడికి ప్రజలకు సేవ చేసినం తప్ప.. దుర్మార్గమైన పనులు చేయలేదు. ఇవాళ దుబ్బాక అభ్యర్థి మీద జరిగిన దాడి.. ప్రభాకర్ రెడ్డి మీద కాదు.. కేసీఆర్ మీద దాడి జరిగిందని మనవి చేస్తున్నాను. ఈ దాడులను ఆపకపోతే సెల్ఫ్ కంట్రోల్ చేసుకోకపోతే మాక్కూడా దమ్మున్నది. మేం కూడా అదే పనికి ఎత్తుకుంటే మీరు ఎక్కడ కూడా మిగలరు. దుమ్ము కూడా మిగలదని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మేం పదవుల్లో ఉన్నామని, మాకు బాధ్యతలు ఇచ్చారని, తిరిగి ప్రజలకు సేవ చేసే పనిలో ఉన్నాం అని కేసీఆర్ తెలిపారు. కరెంట్ ఎట్ల రావాలి.. నీళ్లు ఎట్ల రావాలి.. నిజాం సాగర్ ఎట్ల నిండాలని పంటలు ఎట్ల పండాలి.. పండిన పంటలను ఎట్ల కొనుగోలు చేయాలి అనే పనుల్లో మేం ఉంటే.. మీరేమో ఈ దుర్మార్గమైన పని చేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఎజెండా చెప్పండి మీకు దమ్ముంటే.. ప్రజల ముందుకు రండి.. మీ వాదన ఏంటో చెప్పండి. మా వాదన మేం చెప్తం.. ఎవర్ని గెలిపిస్తే వారు పని చేయాలి. లేకుంటే ఎవడికున్న పని వాడు చేయాలి. ఎద్దో, ఎవుసమో ఏదున్నదో అది చూసుకోవాలి. కానీ లంగచాతలు ఏంది.. గూండాగిరి ఏంది.. కత్తులు పట్టి పొడిచేది ఏందని కేసీఆర్ నిలదీశారు. గన్‌మెన్ అప్రమత్తంగా ఉండటంతో ప్రభాకర్ రెడ్డి ప్రాణాలు బతికాయని కేసీఆర్ తెలిపారు. పాపం గన్‌మెన్‌కు కూడా దెబ్బ తగిలింది. మొత్తానికి మోసం తప్పింది.. ఆయన ప్రాణాలకు ఆపాయం లేదు. ఈ రకమైన దాడులను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని తెలంగాణ మేధావి లోకం, పెద్దలు, రాష్ట్ర శ్రేయస్సు కోరేవారందరూ కూడా ఈ దుర్మార్గాలను, హింస రాజకీయాలను ఖండించాలని బాన్సువాడ నుంచి అప్పీల్ చేస్తున్నా. పిరికిపందలు, చేతకాని వారే ఈ పని చేస్తరు తప్ప చేతనైన మొగోడు ఎవరు కూడా ఈ పని చేయడు. తస్మాత్ జాగ్రత్తా.. అని హెచ్చరిస్తున్నానని చెప్పి కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## ప్రపంచంలో తొలి ప్యాసింజర్ ఎయిర్ ట్యాక్సీ



**బీజింగ్, అక్టోబర్ 30 (సమ సమాజం)** ప్రపంచంలోనే మొదటి ప్యాసింజర్ ఎయిర్ ట్యాక్సీకి చైనా ప్రభు త్వం ఆమోదం తెలిపింది. ఇద్దరు ప్రయాణికుల సామర్థ్యం గల ఈ ఎయిర్ ట్యాక్సీ చైనా ప్రభుత్వం నుంచి భద్రతా ప్రమాణాల ధ్రువీకరణ పత్రాన్ని పొందింది. ఎహంగ్ అనే చైనా కంపెనీ ఈ ఎయిర్ ట్యాక్సీని తయారు చేసింది. త్వరలోనే ఎయిర్ ట్యాక్సీ సేవలను ప్రారంభించేందుకు ప్రయత్నిస్తు న్నట్టు ఆ కంపెనీ తెలిపింది. కంపెనీ సీఈవో హుయాజీ హు మాట్లాడుతూ రానున్న అయిదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా ఎయిర్ ట్యాక్సీలు అనేక నగరాల్లో కనిపించనున్నాయని చెప్పారు. తమ కంపెనీకి ఇప్పటికే 1200 ఆర్డర్లు వచ్చాయని తెలిపారు.

## ఐదేళ్లుగా యువకుడి కడుపులో కత్తి



**అహ్మదాబాద్, అక్టోబర్ 30 (సమ సమాజం):** వైద్యుడి నిర్లక్ష్యంతో అయిదేళ్లుగా ఓ యువకుడి కడుపులో కత్తి ఉండిపోయింది. ఈ కారణంగా కడుపునొప్పితో ఆసుపత్రులు తిరుగుతూ నరకం అనభవించాడు. గుజరాత్‌లో భరూచ్ జిల్లా అంకాలేశ్వర్‌కు చెందిన అతుల్ గిరీ అనే యువకుడు ఐదేళ్ల క్రితం కత్తిపో ట్లకు గురయ్యాడు. స్థానిక భరూచ్ సివిల్ ఆసుపత్రిలో వైద్యుడు బాధితుడిని సరిగ్గా పరీక్షించకుండా నే ట్యాబెట్లు ఇచ్చి ఇంటికి పంపించాడు. క్రమంగా అతుల్‌కు కడుపునొప్పి ప్రారంభమైంది. దీంతో త రచూ ఆసుపత్రుల చుట్టూ తిరిగేవాడు. అయిదేళ్ల తరువాత ఇటీవల అతను ప్రమాదానికి గురయ్యా డు. దీంతో అతడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ తాను అయిదేళ్లుగా కడుపు నొప్పి తో బాధపడుతున్నట్లు అతుల్ వైద్యులకు తెలిపాడు. దీంతో వారు అతనికి ఎక్స్-రే తీసి కడుపులో కత్తిని చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. శస్త్ర చికిత్స నిర్వహించి కత్తిని బయటకు తీస్తామని వైద్యు లు తెలిపారు.

# ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం





**సిద్ధిపేట,అక్టోబర్ 30 (సమ సమాజం):** బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఆయన కడుపులో కత్తితో ఓ దుండగుడు కత్తితో పొడిచాడు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన ప్రభాకర్‌రెడ్డిని గజ్వేల్‌లోని ఆస్పత్రికి తరలించారు. ప్రచారం చేస్తూ సూరంపల్లిలో పాస్టర్ కుటుంబాన్ని ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. పరామర్శించిన తర్వాత వారి ఇంటి నుంచి బయటకు వస్తున్న ప్రభాకర్ రెడ్డితో ఓ వ్యక్తి కరచాలనం చేసేందుకు వచ్చినట్లుగా చేయి చాపుతూ వచ్చి అకస్మాత్తుగా .. కడుపులో కత్తితో పొడిచాడు. వెంటనే ఆయన పక్కనున్న బీఆర్ఎస్ కార్యకర్తలు సదరు వ్యక్తిని పారిపోకుండా పట్టుకున్నారు. మరికొందరు వెంటనే ప్రభాకర్ రెడ్డిని ఆస్పత్రికి తరలించారు. మొదటగా గజ్వేల్ ఆస్పత్రికి తరలించగా.. అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి.. అంబులెన్సులో ప్రభాకర్ రెడ్డిని సికింద్రాబాద్ యశోదకు తరలిస్తున్నారు. కత్తితో దాడి చేసిన వ్యక్తిని రాజుగా పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి ఎంపీపై ఎందుకు దాడి చేశాడో తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నారాయణఖేడ్ సభకు వెళ్తుండగా మంత్రి హరీశ్ రావు కు ఈ సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఆయన నారాయణఖేడ్‌కు వెళ్లకుండానే వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి వెళ్లారు. ఎంపీ ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి వివరాలు సమర్పించాలని స్థానికుల పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు కొత్తా ప్రభాకర్ రెడ్డిని మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు అబ్?డామన్ పరీక్ష నిర్వహించి.. కత్తి గాటు ఎంత వరకు ఉందో పరిశీలించారు. మరోవైపు మంత్రి హరీశ్ రావు ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో మాట్లాడారు. కార్యకర్తలెవరూ సంయమనం కోల్పోకూడదని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని మంత్రి హరీశ్ రావు సూచించారు. గవర్నర్ తమిళి సై, మంత్రి కేటీఆర్ కూడా ఈ ఘటనపై ఆరా తీశారు. ఎంపీపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు.. హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకుంటున్నారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రి వద్దకు కార్యకర్తలెవరూ రాకూడదని.. ఎంపీ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు అప్డేట్స్ తెలియజేస్తామని మంత్రి హరీశ్ రావు కార్యకర్తలకు సూచించారు. బీఆర్?ఎస్? ఎంపీ కొత్త ప్రభాకర్?రెడ్డిపై కత్తితో దాడి ఘటనపై గవర్నర్ విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదని వ్యాఖ్యానించిన తమిళిసై.. దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మెదక్ ఎంపీ, బీఆర్?ఎస్? దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన కత్తి దాడి ఘటనపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్? స్పందించారు. ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదన్న తమిళిసై.. దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే అభ్యర్థుల భద్రతపై దృష్టి సారించాలని పోలీస్? శాఖకు సూచించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని.. ప్రభాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేదు. కొత్త ప్రభాకర్?రెడ్డిపై దాడి ఘటనలో దర్యాప్తు చేసి.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్యే అభ్యర్థుల భద్రతపై పోలీస్? శాఖ దృష్టి సారించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి. - తమిళిసై సౌందరరాజన్?, గవర్నర్ ఇదిలా ఉండగా.. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్?రావు.. యశోద ఆస్పత్రికి చేరుకుని ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని మంత్రి హరీశ్?రావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదన్న ఆయన.. ఘటనను ప్రభుత్వం, బీఆర్?ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. కత్తి పోటుతో ప్రభాకర్?రెడ్డికి గాయాలయ్యాయని.. మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించామని తెలిపారు. ప్రభాకర్ రెడ్డి కుటుంబసభ్యులు, బీఆర్?ఎస్ కార్యకర్తలు ఎలాంటి ఆందోళనలకు గురి కావొద్దని సూచించారు. ఎంపీని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ హత్యాయత్నంలో రాజకీయ కుట్ర ఏదైనా ఉందా అనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఘటనను ప్రభుత్వం, బీఆర్?ఎస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. ప్రభాకర్ రెడ్డికి కత్తిపోటుతో కడుపులో గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స అందించేందుకు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించాం. ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బీఆర్?ఎస్ కేడర్ ఎలాంటి ఆందోళనలకు గురి కావొద్దు. మా నాయకుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఈ హత్యాయత్నంలో రాజకీయ కుట్ర ఏదైనా ఉందా అనే కోణంలో సమగ్ర దర్యాప్తు జరిపిస్తామని హరీశ్?రావు ప్రకటన చేసారు. దాడులను చూస్తూ ఊరుకోం..: మరోవైపు.. ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా సూరంపల్లిలో ఆ పార్టీ శ్రేణులు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేసి.. తమ నాయకుడిపై హత్యాయత్నానికి పాల్పడ్డాయని ఆరోపించారు. దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి హత్యా రాజకీయాలు చేస్తే తాము చూస్తూ ఊరుకోమని.. దాడులను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యాయత్నం చేసిన నిందితునిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ప్రభాకర్ రెడ్డిపై మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన గడ్డం రాజు (38) అనే వ్యక్తి కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రభాకర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న ప్రభాకర్ రెడ్డిని ప్రాథమిక చికిత్స నిమిత్తం గజ్వేల్ దవాఖానకు తరలించామని, అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించినట్లు సీపీ తెలిపారు.

# ఎంపిపై దాడి ఘటనపై విచారణ: గవర్నర్ ఆదేశం



**హైదరాబాద్,అక్టోబర్ 30 (సమ సమాజం):** సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన కత్తి దాడి ఘటనపై గవర్నర్ తమిళిసై స్పందించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభాకర్ రెడ్డి త్వరగా కొలుకోవాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. 'ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య పక్రియకే ప్రమాదకరం. ఎన్నికల సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రచారం చేసే సమయంలో వారి భద్రత కోసం తగిన చర్యలు తీసుకోవాలి. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం శాంతియుత వాతావరణాన్ని ఉండేలా చూడటం చాలా అవసరం' అని గవర్నర్ పేర్కొన్నారు.

# మంచిని పక్కన పెడితే.. నేను ఏం చేయగలనో అందరికీ తెలుసు

**బీఆర్ఎస్ అభ్యర్థి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**హుజూర్‌నగర్, అక్టోబర్ 30 (సమ సమాజం):** మలిదశ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ఆయన పార్టీని, ఆయన తొత్తుల తోలు తీస్తానని ఆయన వ్యాఖ్యానించారు. సైదిరెడ్డి ఏజెంట్ బూతులో కూర్చుంటే%ా%. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏజెంట్ కూర్చునే పరిస్థితి లేదన్నారు. నేను ఏడవ తరగతి లోనే ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఊర్లోకి రానివ్వలేదని, హత్య కేసులు పెట్టి వేధించిన వెనక్కి తగ్గలేదన్నారు శానంపూడి సైదిరెడ్డి. అంతేకాకుండా.. మంచినీ పక్కన పెడితే%ా% నేను ఏం చేయగలనో అందరికీ తెలుసునని శానంపూడి సైదిరెడ్డి వ్యాఖ్యానించారు. చిన్నప్పుడు ఏ రాజకీయం చేసి వదిలిపెట్టానో మళ్ళీ అది మొదలు పెడతానని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ విడిచి వెళ్లిన వారికి ఏ ట్రీట్మెంట్ ఇవ్వాలో అది ఇస్తానని, పార్టీలో ఉండి సంపాదించింది అంతా వడ్డీతో సహా వసూళ్లు చేస్తానన్నారు శానంపూడి సైదిరెడ్డి. అంతేకాకుండా.. నియోజకవర్గం మొత్తం గ్రామపంచాయతీ సర్పంచ్ లు 140గాను మనం 105 గెలిచినం అన్నారు. ఎంపీటీసీలు 72గాను మనం 55 గెలిచినం, నియోజకవర్గ వ్యాప్తంగా చాలా బలంగా మంచిగా ఉన్నామని 80 శాతం మంది మన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నారని ఇలాగే బాధ్యతగా పని చేస్తానని, మీ ప్రేమను, అభిమానాన్ని ఇలాగే కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40ఏండ్లలో చేసిన అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించామని పేర్కొన్నారు. కార్లలో డబ్బులు తగులబెట్టిన చరిత్ర ఉత్తమ్‌దని విమర్శించారు. దళిత బంధు, రైతు బంధు పథకాలను నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దారుణమన్నారు. పదేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెసోళ్లు ఎలాగైనా అధికారంలోకి వచ్చి అడ్డంగా సంపాదించాలని చూస్తున్నారన్నారు.

# దరువు ఎల్లన్న గొంతును, శక్తిని వృథా కానివ్వం

## సముచిత గౌరవం కల్పిస్తాం : మంత్రి కేటీఆర్




**హైదరాబాద్, అక్టోబర్ 30 (సమ సమాజం):** : బీఆర్ఎస్ పార్టీలో చేరిన విద్యార్థి ఉద్యమ నాయకుడు దరువు ఎల్లన్నకు మాటిస్తున్నా.. నీ గొంతును, శక్తిని వృథా కానివ్వం. తప్పకుండా తెలంగాణ కోసం నీ సేవలను బ్రహ్మాండగా ఉపయోగించుకుంటాం. నీకు వయసు, అనుభవం, చిత్తశుద్ధి ఉంది. ఉద్యమంలో పని చేసిన ఘనమైన నేపథ్యం ఉంది. కాబట్టి ఎల్లన్నకు సముచితమైన గౌరవం ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటాను అని కేటీఆర్ స్పష్టం చేశారు. దరువు ఎల్లన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఉద్యమకారులకు, విద్యార్థి ఉద్యమ నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కొంత మేర న్యాయం చేసింది.. ఇంకా చేయాలని దరువు ఎల్లన్న అన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవుల నుంచి మొదలుకుంటే.. ఎంపీపీలు, జడ్పీటీసీల వరకు ఉద్యమకారులకు అవకాశం కల్పించాం. ద్యార్థి ఉద్యమ నాయకులు, కళాకారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఎన్నో వర్గాల నుంచి ఉద్యమంలో పని చేసని వారికి న్యాయం చేసే ప్రయత్నం చేశాం. బాల్క సుమన్ ఎంపీ, ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రభుత్వ విప్‌గా ఉన్నారు. గ్యాదరి కిశోర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. బొంతు రామ్మోహన్ మేయర్‌గా, ఎర్రోళ్ల శ్రీనివాస్, క్రిశాంక్, దూదిమెట్ల బాలరాజు, డాక్టర్ ఆంజనేయ గౌడ్ వంటి వారికి కార్పొరేషన్ల చైర్మన్‌లుగా నియమించాం. కళాకారుల విషయానికి వస్తే.. రసమయి బాలకిషన్‌ను ఎమ్మెల్యేగా చేసి, సాంస్కృతి సారథి చైర్మన్‌గా, గోరెటి వెంకన్నను ఎమ్మెల్సీగా నియమించాం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా.. ఉద్యమంలో కష్టపడ్డ కళాకారులందర్నీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పే స్కేలు అమలు చేస్తున్నాం. గాయకుడు సాయిచంద్ భార్యకు రజనీకి కార్పొరేషన్ చైర్మన్ పదవి, కోటిన్నర ఇచ్చి ఆదుకున్నాం. ఏపూరి సోమన్న మళ్లీ తిరిగి కేసీఆర్ నాయకత్వంలో చేరారు. ఉద్యోగ సంఘం నాయకుడిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్‌ను మంత్రిని చేశాం. స్వామిగౌడ్‌ను ఎమ్మెల్సీ చేశాం. ఇలా ఎంతో మందికి గౌరవం కల్పించాం. కేసీఆర్ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైంది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# హైదరాబాద్‌లో ఆకశానికి ఉల్లి ధరలు



**హైదరాబాద్, క్టోబర్ 30 (సమ సమాజం):** ఉల్లి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. నెల క్రితం వరకు రూ.100కు 6 కేజీల వరకు దొరికిన ఉల్లి, ఇప్పుడు వందకు కేజీన్నరకు పడిపోయింది. హైదరాబాద్ మార్కెట్లలో కిలో రూ.60-రూ.70కి విక్రయిస్తున్నారు. దీపావళి పండగ సీజన్ కావడం తో ముమ్మందు ఈ ధరలు మరింత పెరగవచ్చనే అంచనాలు ఉన్నాయి. 15 రోజులుగా, నిల్వ ఉం చిన ఉల్లిపాయల రాకపోకలు దాదాపు 40? తగ్గాయని అంటున్నారు. నవంబరు రెండో వారంలో స్థానికంగా ఖరీఫ్ పంట అందుబాటులోకి రానుండటంతో ధరలు తగ్గే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రోజుకు 9వేల అడుగులు నడిస్తే దీర్ఘాయుష్షు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (సమ సమాజం)::** మన నడక తీరు మన ఆయుష్షుపై ప్రభావం చూపుతుందని తా జా అధ్యయనం వెల్లడించింది. రోజు నడిచే అడుగులతోపాటు, ఎంత వేగంగా నడుస్తున్నారనేది కూ డా ముఖ్యమేనని తెలిపింది. రోజుకు కనీసం 2,500 అడుగులు వేసేవారికి మరణించే ముప్పు ఎని మిది శాతం తగ్గుతుందని పేర్కొన్నది. అధ్యయనం ప్రకారం.. గుండెపోటు నుంచి తప్పించు కోవా లంటే రోజుకు కనీసం 2,700 అడుగులు వేయాలి. ప్రాణాంతక గుండెజబ్బుల ముప్పు తగ్గాలంటే రోజుకు 7వేల అడుగులు నడవాలి. రోజుకు 9 వేల అడుగులు వేస్తే, మరణ ముప్పు 60 శాతం తగ్గుతుంది.

# ఆడబిడ్డల ఆశీర్వాద బలమే నాకు కొండంత బలం

**మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా**

**మంత్రి గంగుల కమలాకర్**



**కరీంనగర్, అక్టోబర్ 30 (సమ సమాజం):** ఆడబిడ్డల ఆశీర్వాద బలమే నాకు కొండంత బలమని నన్ను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీ పార్టీలని ఆ పార్టీలకు ఓటు వేస్తే తెలంగాణ మరోసారి గుడ్డిదీపం అవుతుందని ఆందోళనవ్యక్తం చేశారు. కరీంనగర్ సీతారాంపూర్‌లో 21, 22 డివిజన్ల మహిళల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి మంత్రి గంగుల ముఖ్య అతిథిగా హాజరై స్థానికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. 2009, 2014, 2018 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలు కట్టిబెట్టిన ఆడబిడ్డలకు కృతజ్ఞతలు తెలిపారు. మీ రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తెచ్చుకున్న తెలంగాణ ఇప్పుడిప్పుడే అభివృద్ధిలో దూసుకుపోతుందని, అభివృద్ధి చెందుతున్న తెలంగాణనను మరోసారి దొంగల పాలు చేయొద్దని కోరారు. కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ లతో ఇక్కడి యువకులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. నెల రోజులు నా కోసం కష్టపడితే..5 సంవత్సరాలు ఆడబిడ్డల కోసం కష్టపడుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీలు ఓట్ల కోసం వస్తున్నారని, మీ పవిత్రమైన ఓటును ఆ పార్టీలకు వేసి వృథా చేయొద్దన్నారు.

# చంద్రబాబుపై ఎసిబి మరో కేసు నమోదు



**విజయవాడ,అక్టోబర్ 30 (సమ సమాజం):** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ఏపీ సీఐడీ మరో కేసు నమోదు చేసింది. మద్యం కంపెనీలకు అక్రమంగా అనుమతులు ఇచ్చారన్న.. ఆరోపణలతో సీఐడీ అధికారులు చంద్రబాబుపై కేసు నమోదు చేశారు. పీసీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చంద్రబాబును ఎ3గా సీఐడీ కేసులో చేర్చింది. విజయవాడ ఏసీబీ కోర్టులో అఎఆ పిటిషన్ దాఖలు చేసింది. అఎఆ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు అనుమతించింది.

# గాజాలో ఆకలి కేకలు



**గాజా స్ట్రిప్, అక్టోబర్ 30 (సమ సమాజం):** ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం తీవ్రమవుతోంది. గాజా ను ఇజ్రాయెల్ దిగ్బంధించడంతో అక్కడ పరిస్థితులు నానాటికీ దిగజారిపోతున్నాయి. ఆహారం, ఇత ర నిత్యావసరాల కోసం ప్రజలు అల్లాడిపో తున్నారు. దవాఖానలు కిక్కిరిసిపోతు న్నాయి. ఆహార సంక్షోభం చుట్టుముడుతున్నది. ఈ క్రమంలో ఆదివారం వేలాది మంది ప్రజలు ఐక్యరాజ్యసమితి గోదాముల్లోకి చొరబడి ఆహార, ఇతర నిత్యావసర పదార్థాలను ఎత్తుకెళ్లారు. గోదాముల్లోకి చొరబ డటం ఆందోళనకర అంశమని, ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుందనడానికి ఇది సంకేతమని

ఐక్యరాజ్యసమితి మానవతా విభాగం గాజా డైరెక్టర్ థామస్ పేర్కొన్నారు. ఇది ఇలావుంటే, గాజాపై రెండో దశ యుద్ధం ప్రారంభించామని.. హమాస్ సైనిక, ప్రభుత్వ సామ ర్థ్యాలను ధ్వంసం చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. భూ తల, గగన, జల మార్గాల ద్వారా దాడులు కొనసాగిస్తామని తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల కారణం గా ఇప్పటివరకు 8 వేల మంది ప్రాణాలు కోల్పోయినట్టు గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. ఇజ్రాయల్ వద్ద బందీగా ఉన్న పాలస్తీనియన్లందరినీ విడిచిపెడితే తమ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరు


లను విడిచి పెడతామని హమాస్ అగ్ర చేసిన ప్రతిపాదనను ఇజ్రాయెల్ సైన్యం తిరస్కరించింది.

# పాలేరు ఎన్నికల బరిలో వైఎస్ షర్మిల

**నవంబర్ 4న నామినేషన్ వేసే అవకాశం**

**హైదరాబాద్, అక్టోబర్ 30 (సమ సమాజం):** షర్మిల పోటీపై క్లారిటీ వచ్చింది. గతంలో చెప్పినట్టుగానే పాలేరు నుంచి బరిలోకి దిగుతున్నారు. నవంబర్ ఒకటో తేది నుంచి ప్రచారం షురూ చేస్తున్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీపై క్లారిటీ వచ్చింది. గతంలో షర్మిల చెప్పినట్లుగానే పాలేరు నుంచే బరిలోకి దిగుతున్నారు. అంతేకాదు నామినేషన్ వేయడానికి ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నారు. నవంబర్ 4న షర్మిల పాలేరు నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేయనున్నారు. నవంబర్ 1 నుంచి నియోజకవర్గంలో షర్మిల ఎన్నికల ప్రచారం చేస్తారని చెప్పారు ఆపార్టీ నేతలు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై పలు విమర్శలు చేశారు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి పిట్టా రామిరెడ్డి. దీంతో పాలేరులో టఫ్ ఫైట్ కనిపిస్తుంది. మరోవైపు పాలేరు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. బీఆర్ఎస్ తరపు నుంచి ఉపేందర్‌రెడ్డి పోటీలో ఉన్నారు. పాలేరులో పొంగులేటి వర్సెస్ షర్మిల పోరు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అయితే పొంగులేటి పాలేరు నుంచి పోటీ చేస్తుండటంతో షర్మిల వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే టాక్ నడిచింది. కొడంగల్ నుంచి రేవంత్ రెడ్డిపై షర్మిల పోటీ చేస్తారనే కూడా బలంగా వినిపించాయి. కాని చివరకు గతంలో నిర్ణయించుకున్నట్లుగానే పాలేరు బరిలో నిలుస్తున్నారు షర్మిల. షో నవంబర్ 1నుంచి పాలేరులో ఎన్నిక ప్రచారం జోరందుకోనుంది.

# గూగుల్ మ్యాప్స్‌లో మారిన దేశం పేరు




**న్యూఢిల్లీ, అక్టోబర్ 30 (సమ సమాజం)::** ఇండియా నుండి దేశం పేరును 'భారత్'గా మార్చాలని ప్రభుత్వం ఇటీవల సూచన చేసింది. దీనిపై పెద్ద ఎత్తున రాజకీయాలు నడిచాయి. అయితే, దేశం అధికారిక ఇంగ్లీష్ పేరు ఇండియా నుండి భారత్ మార్చబడలేదు. కానీ గూగుల్ మ్యాప్ మాత్రం కొత్త పేరును అంగీకరించింది. అసలు దీనికి కారణం గూగుల్ మ్యాప్‌లోని సెర్చ్ బాక్స్‌లో భారత్ అని టైప్ చేస్తే దానిపై 'ఎ కంట్రీ ఇన్ సౌత్ ఏషియా' అని రాసి ఉన్న త్రివర్ణ పతాకం కనిపిస్తుంది. మీ గూగుల్ మ్యాప్ భాష హిందీ లేదా ఇంగ్లీష్ అనేది పట్టింపు లేదు. మీరు భారత్ హిందీ లేదా ఇంగ్లీషులో వ్రాస్తే, ఫలితంగా గూగుల్ మీకు భారత్ మాత్రమే చూపుతుంది. గూగుల్ మ్యాప్స్ ఇండియా, భారత్ రెండింటినీ 'దక్షిణాసియాలో ఒక దేశం'గా గుర్తించింది. కాబట్టి, వినియోగదారులు గూగుల్ మ్యాప్‌లో దేశ అధికారిక మ్యాప్‌ను చూడాలనుకుంటే, వారు గూగుల్ మ్యాప్‌లో భారత్ లేదా ఇండియా అని ఇంగ్లీష్ లేదా హిందీలో రాయడం ద్వారా చూడవచ్చు. మీరు గూగుల్ మ్యాప్స్ హిందీ వెర్షన్‌లో ఇండియా అని టైప్ చేస్తే, భారత మ్యాప్‌తో పాటు బోల్డ్‌లో 'భారత్' అని వ్రాయబడి ఉంటుంది. అదే సమయంలో, మీరు గూగుల్ మ్యాప్ ఆంగ్ల వెర్షన్‌కి వెళ్లి భారత్ అని టైప్ చేస్తే అందులో కూడా మీరు దేశ మ్యాప్‌తో పాటు భారత్ అని వ్రాయబడిందని చూస్తారు. అంటే గూగుల్ మ్యాప్ కూడా ఇండియాను భారత్ గా అంగీకరిస్తోంది. ప్రభుత్వం పేరు మార్చే పనిలో బిజీగా ఉండగా, గూగుల్ ఇప్పటికే హోంవర్క్ చేయడం ప్రారంభించింది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, గూగుల్ మ్యాప్స్‌లో మాత్రమే కాకుండా టెక్ కంపెనీకి చెందిన ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో కూడా ఇండియా, భారత్ అని రాస్తే ఫలితాలు సరిగ్గా ఒకే విధంగా ఉంటాయి. వినియోగదారులు గూగుల్ సెర్చ్, గూగుల్ ట్రాన్స్‌లేటర్, గూగుల్ న్యూస్ వంటి యాప్‌లకు వెళ్లి భారత్ లేదా ఇండియా అని రాస్తే, వారు అదే ఫలితాలను పొందుతున్నారు. అయితే దీనిపై గూగుల్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే త్వరలో ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం




(మొదటి పేజి తరువాయి) విమర్శించారు. డిసెంబర్ 3వ తేది తర్వాత అధికారంలోకి వచ్చినట్లు ఊహాలోకంలో విహరిస్తున్నారు. సిఎం కేసీఆర్ రెండు స్థానాల్లో ఓడిపోవడం ఖాయమని.. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆరాటం ఉంటే TSPSC ని ఎందుకు ప్రక్షాళన చేయలేదు ? అంటూ ప్రశ్నించారు. ప్రజలను ఓట్లు అడిగే ముందు తగిన సంజాయిషీ ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలు జరపకుండా BRS ప్రభుత్వం కాలయపన చేసిందని.. అభ్యర్థులు జనాల్లో జవాబు చెప్పలేక వెనుతిరుగుతున్న పరిస్థితి కనిపిస్తుందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. TSPSC ని ప్రక్షాళన చేస్తామని ఇప్పుడు కేటీఆర్ చెబుతున్నారు.. 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డాయని.. ఆస్తులు అమ్మి హైదరాబాద్ వచ్చిన TSPSC అభ్యర్థుల పరిస్థితి.. ఆవేదన, తపన సిఎం కుటుంబానికి తెలియదంటూ ఫైర్ అయ్యారు. నియామక పరీక్షలను అనేక సార్లు రద్దు చేసిన రికార్డ్ BRS ప్రభుత్వానిదే అంటూ కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కొలువుల కోసం కొట్లడితే నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని.. తెలంగాణలో అత్యధికంగా నిరుద్యోగులు 16 శాతం ఉన్నారన్నారు. ఒక్క గ్రూప్ వన్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని.. ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఫీలప్ చేయలేదని.. నిరుద్యోగుల ఆశలపై BRS ప్రభుత్వం నీళ్ళు చల్లిందంటూ విమర్శించారు. యూనివర్సిటీల్లో చాలా విభాగాలు మూతపడ్డాయని.. విశ్వవిద్యాలయాల పరిస్థితి దయనీయంగా మారిందంటూ ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులు విశ్వవిద్యాలయాల పట్ల విశ్వాసం కోల్పోయారని.. రైతులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారంటూ విమర్శించారు. తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని.. హామీలు ఇచ్చి మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. యువత ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో BRS కు గుణపాఠం చెప్పటం ఖాయమంటూ పేర్కొన్నారు. BRSఅధికారంలోకి వస్తే ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తామని.. కేంద్ర ప్రభుత్వం మాదిరిగా ప్రతినెలా చివరివారంలో ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నామో .. అదే తరహాలో ఉద్యోగ ఖాళీలు రాష్ట్రంలో భర్తీ చేస్తామన్నారు. ఉపాధి పరంగా అన్ని రకాల వృత్తులను ప్రోత్సహిస్తామని స్పష్టంచేశారు.

# ఎన్నికల్లో పోటీకి దూరంగా టిజెఎస్



(మొదటి పేజి తరువాయి) వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే తదితరులు కోదండరాంను కలిసి మద్దతు కోరారు. ఈ నేపథ్యంలో కోదండరామ్ తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ తరఫున కోదండరామ్ మద్దతు కోరామన్నారు. కేసీఆర్ నుంచి తెలంగాణ విముక్తికి కలిసి పనిచేయాలని ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్– తెలంగాణ జనసమితి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ జనసమితిని ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారు. తమ ఫోన్లు హ్యాక్ చేస్తున్నారని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌కు సహకరించకుండా తమ బంధువులు, మిత్రులను మంత్రి కేటీఆర్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. కోదండరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు అంగీకారం తెలిపామన్నారు. నవతెలంగాణ నిర్మాణ ప్రాతిపదికన మద్దతు తెలిపామని చెప్పారు. ఇరుపార్టీలతో సమన్వయ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ జనసమితి తరఫున ఆరు అంశాలను కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టామని చెప్పారు. నాణ్యమైన విద్య, వైద్యం, రైతుల భూముల రక్షణ, ప్రజాస్వామ్య పాలన, ఉద్యమకారుల సంక్షేమ కోసం బోర్డు ఏర్పాటు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉండాలని కోరామన్నారు.

# దాడికి నాకు సంబంధం లేదు



(మొదటి పేజి తరువాయి) తప్పుడు పోస్టింగ్‌లు పెట్టి, తప్పుడు ప్రచారాలు చేసి.. బట్టకాల్చి తమ మీద పడేయాలని చూస్తున్నారన్న ఆయన.. నెట్టింట వచ్చే వార్తలను కార్యకర్తలు నమ్మవద్దని సూచించారు. ఈ క్రమంలోనే నిందితుడు వీ90 రిపోర్టర్ అని ఓ వెబ్‌సైట్‌లో ఉందని చెప్పారు. ఫేస్‌బుక్ పేజీలో కాంగ్రెస్ నేతలతో ఉన్న ఫొటోలు ఉన్నాయని.. నిందితుడు ఏ పార్టీ వ్యక్తో సీపీ చెప్పి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. దళితబంధు రాలేదని ఆవేదనలో నిందితుడు దాడికి పాల్పడ్డాడని కొన్ని మీడియాల్లో వచ్చిందని రఘునందన్?రావు తెలిపారు. పోలీసులు విచారణ చేస్తున్నారని.. నిజానిజాలు తెలుస్తాయని స్పష్టం చేశారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తి దాడి ఘటన దురదృష్టకరం. దాడికి నేనే కారణమని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. ఘటనపై అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్?ఎస్? సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు పెట్టి, తప్పుడు ప్రచారాలు చేసి.. బట్టకాల్చి మీద పడేయాలని చూస్తున్నారు. నిందితుడు ఏ పార్టీ వ్యక్తో సీపీ చెప్పి ఉంటే బాగుండేది. పోలీసులు విచారణ చేస్తున్నారు. నిజానిజాలు త్వరలోనే తెలుస్తాయని అన్నారు.

# ఎన్నికల వేళ చేరికలకు మాస్టర్ ప్లాన్



(మొదటి పేజి తరువాయి) దాగివుంది. తద్వారా ఆ నేతల బ్యాక్ గ్రౌండ్, వారి రాజకీయ అనుభవం, ఆయా నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు తమకు ఎన్నికల్లో ప్లస్ అవుతుందని భావిస్తున్నారు. సీఎం కేసీఆర్ సహా ఇతర నేతలంతా ప్రచారంలో నిమగ్నమైనప్పటికీ, అసంతృప్తులపై దృష్టి సారిస్తూ వారిని తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. తాజాగా, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టిక్కెట్ దక్కకపోవడంతో హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో సోమవారం మంత్రి హరీష్ రావు భేటీ అయ్యారు. స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి బీఆర్ఎస్ లో చేరాలని ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాగా, ఆదివారం విష్ణువర్ధన్ రెడ్డి సీఎం కేసీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలోకి చేరనున్నట్లు తెలుస్తోంది. జంట నగరాల్లో పీజేఆర్ అంటే తెలియని వ్యక్తి ఉండరని, కార్మికులకు, ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారని హరీష్ రావు కొనియాడారు. అలాంటి నేత వారసుడికి నేడు కాంగ్రెస్ పార్టీ ఎనలేని అన్యాయం చేసిందని విమర్శించారు. పార్టీలో శ్రమించిన వారికి గుర్తింపు లేకపోవడం వల్లే సీనియర్ నేతలు అసంతృప్తికి గురవతున్నట్లు చెప్పారు. విష్ణువర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరేందుకు అంగీకరించారని, త్వరలోనే ఆయన గులాబీ కండువా కప్పుకొంటారని పేర్కొన్నారు. నాగం జనార్ధన్ రెడ్డి, విష్ణులకు బీఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఈ పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కొద్ది రోజులైతే గాంధీ భవన్ నే అమ్మేసే పరిస్థితి వస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ లో కేడర్ బాగానే ఉన్నా, నేతలే అమ్ముడు పోతున్నారని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి సరైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ నుంచి జనగాం టికెట్ ఆశించి భంగపడ్డ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి కాంగ్రెస్ టికెట్ కేటాయించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో తనను అవమానించారని, బీసీ నేతలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో ఆయన్ను మంత్రి కేటీఆర్ కలిసి బీఆర్ఎస్‌లో చేరాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం ప్రగతిభవన్‌లో కేసీఆర్‌ను పొన్నాల దంపతులు కలిసి చర్చించిన అనంతరం జనగామ సభలో సీఎం కేసీఆర్ సమక్షంలో పొన్నాల బీఆర్ఎస్ కండువా కప్పుకొన్నారు. పొన్నాల బాటలోనే నాగర్ కర్నూల్ టికెట్ ఆశించి రాకపోవడంతో సీనియర్ నేత నాగం జనార్ధన్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కొత్తగా వచ్చిన వారికే పార్టీ టికెట్ ఇస్తుందని, కష్టపడి పని చేసిన వారికి మొండిచేయి చూపించిందని నాగం మండిపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ నాగంతో భేటీ అయ్యారు. బీఆర్ఎస్ లోకి రావాలని ఆహ్వానించారు. దీంతో నాగం జనార్ధన్ రెడ్డి త్వరలోనే గులాబీ కండువా కప్పుకొంటారని తెలుస్తోంది.

# పదమూడుకు చేరిన రైలు ప్రమాద మృతుల సంఖ్య



(మొదటి పేజి తరువాయి) ఢీ కొట్టింది. సిగ్నల్ లేకపోవడంతో భీమాలి–అలమండ స్టేషన్ల మధ్యలో పలాస ప్యాసింజర్ అత్యంత నెమ్మదిగా వెళ్తోంది. ఆ సమయంలో ఈలోపు వెనుక నుంచి విశాఖపట్నం–రాయగడ ప్యాసింజర్ వేగంగా వచ్చి ఢీకొంది. పలాస ప్యాసింజర్‌కు చెందిన గార్డ్ బోగీ ఎగిరి దూరంగా పడింది. దానికి ముందున్న రెండు బోగీలు పక్కకు ఒరిగి, అవతలి ట్రాక్‌పై బొగ్గు లోడ్‌తో ఉన్న గూడ్స్ రైలు ఇంజిన్‌ను ఢీకొని నుజ్జునుజ్జయ్యాయి. రాయఘడ ప్యాసింజర్ ఇంజిన్ పూర్తిగా ధ్వంసమైంది. దాని రెండు బోగీలూ పట్టాలు తప్పాయి. ఘటనలో 13 మంది మృతి చెందగా.. 50 మంది క్షతగాత్రులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన గురించి తెలిసిన వెంటనే సీఎం వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య, పోలీసు, రెవిన్యూ సహా ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో వేగంగా సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులకు సత్వర వైద్య సేవలు అందేలా చూడాలని జారీచేశారు. ఘటన సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలన్నారు. అలాగే సీఎం జగన్ సూచనతో మంత్రి బొత్స ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యల్ని పర్యవేక్షించారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి ఆర్థిక సాయం ప్రకటన కూడా చేశారు సీఎం వైయస్ జగన్. రైలుప్రమాదంలో మృతిచెందిన ఏపీకి చెందినవారి కుటుంబాలకు రూ. 10లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి రూ. 2లక్షల చొప్పున పరిహారాన్ని సీఎం జగన్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాలవారు మరణిస్తే రూ. 2లక్షలు, తీవ్రంగా గాయపడ్డవారికి రూ. 50వేల చొప్పున ఇవ్వాలని అధికారుల్ని ఆదేశించారు. మరోవైపు ఘటన నుంచి సీఎం వైయస్ జగన్‌ను ఫోన్ చేసి ఆరా తీసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్.. సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

# నేడు గుజరాత్‌లో ప్రధాని పర్యటన

## 5800కోట్ల పనులకు శంకుస్థాపన చేసే అవకాశం



**మెహసానా,అక్టోబర్ 30 (సమ సమాజం):** ప్రధాని నరేంద్ర మోడీ నేడు గుజరాత్‌లో పర్యటించనున్నారు. అందులో భాగంగా ఆయన గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో పలు ప్రాజెక్టులు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అంబాజీ ఆలయంలో పూజలు, దర్శనంతో తన పర్యటన ప్రారంభిస్తారు. అనంతరం మెహసానాకు వెళ్లి అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేస్తారు. సుమారు రూ. 5800 కోట్ల విలువైన రైలు, రోడ్డు, తాగునీరు, నీటిపారుదల మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. వెస్టన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ , కటోసన్ రోడ్–బెచ్రాజీ–మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్, విరామ్‌గామ్–సాంఖియాలి రైలు మార్గాన్ని డబ్లింగ్ చేయడంలో కొత్త భాండూ–న్యూ సనంద్ విభాగం మెహ్‌సానాలో ప్రారంభించబడతాయి. ఇది కాకుండా, సబర్మతి నదిపై వల్సనా బ్యారేజీ, విజాపూర్, మాన్సా తాలూకాలోని వివిధ గ్రామ సరస్సుల రీఛార్జ్ ప్రాసెస్ ప్రాజెక్ట్ వంటి ప్రాజెక్టులను కూడా ప్రధాన మంత్రి జాతికి అంకితం చేస్తారు. ప్రారంభించిన ప్రాజెక్టులే కాకుండా, మెహసానాలో అనేక కార్యక్రమాలకు కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు. వీటిలో సంత్రంపూర్ తాలూకాలో నీటిపారుదల సౌకర్యాన్ని కల్పించే ప్రాజెక్ట్, నరోడా–దహెగామ్–హర్సోల్–ధన్సురా రహదారిని విస్తరణ, సిద్ధ్‌పూర్, పాలన్‌పూర్, బయాద్, వాద్‌నగర్‌లలో మురుగునీటికి సంబంధించిన ప్రాజెక్టులు ఉన్నాయి. అక్టోబరు 31న ప్రధానమంత్రి కెవడియాను సందర్శిస్తారు. అక్కడ ఆయన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పించి.. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటారు. వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రాం కింద జాతీయ ఐక్యతా దినోత్సవ పరేడ్ లో పాల్గొంటారు. కేవడియా పర్యటన సందర్భంగా.. ప్రధాన మంత్రి ఏక్తా నగర్ నుండి అహ్మదాబాద్ వరకు హెరిటేజ్ రైలు, కమలం పార్క్, ట్రామా సెంటర్, సోలార్ ప్యానెల్డ్ సబ్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌తో సహా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. ఇవి కాకుండా స్టాచ్యూ ఆఫ్ యూనిటీ కాంప్లెక్స్‌లో వాక్‌వే, 30 కొత్త ఇ–బస్సులు, 210 ఇ–సైకిళ్లు, అనేక గోల్ఫ్ కార్ట్‌లు, ఏక్తా నగర్‌లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, గుజరాత్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్‌కు చెందిన సహకార్ భవన్ వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. ఆరంభ్ 5.0 అని పిలువబడే 98వ కామన్ ఫౌండేషన్ కోర్సు ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ప్రసంగించడం ద్వారా ప్రధాన మంత్రి తన పర్యటనను ముగించనున్నారు. ఇందులో భారతదేశం–భూటాన్‌లోని వివిధ పౌర సేవల నుండి 560 మంది ఆఫీసర్ ట్రైనీలు ఉన్నారు.

# రైలు ప్రమాదంలో ఇద్దరు లోకోపైలట్లు, గార్డు మృతి



(మొదటి పేజి తరువాయి) విశాఖ–రాయగడ ప్యాసింజర్‌లోని ఇద్దరు లోకో పైలట్లు , పలాస ప్యాసింజర్ గార్డు ఎంఎస్ రావు కూడా ఉన్నారు. మృ తదేహాలను విజయనగరం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యల్లో దక్షిణ మధ్య రైల్వే, వాల్తేరు, తూర్పుకోస్తా రైల్వే, ఇతర విభాగాల సిబ్బంది వెయ్యి మందికిపైగా పాల్గొంటున్నారు. దెబ్బతిన్న ట్రాక్‌ను యుద్ధప్రాతిప దికన పునరుద్ధరిస్తున్నారు. ప్రమాదానికి గురైన బోగీలను ట్రాక్‌పై నుంచి తొలగించి అక్కడి నుంచి తరలిస్తున్నారు. ప్రమాద ఘటనపై అన్ని విభాగాల అధికారులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు, ప్రమాదం నేప థ్యంలో సోమవారం పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. వాటిలో రత్నాచల్, సింహాద్రి, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్–పూరీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి.

# రైల్వే నిద్ర నుంచి ఎప్పుడు మేల్కొంటుంది ?

**పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**

**ఈ రైలు ప్రమాదం చాలా బాధాకరం: కేజ్రీవాల్**

**రైలు ప్రమాదంపై ప్రశ్నించిన ప్రతిపక్షాలు**



**అక్టోబర్ 30 (సమ సమాజం):** ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన రైలు ప్రమాదంలో కనీసం 9 మంది మరణించారు. మూడు డజన్ల మందికి పైగా గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రులలో చేరారు. మరోవైపు ఈ ప్రమాదంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు సంధించాయి. రైల్వేశాఖ నిద్ర నుంచి ఎప్పుడు మేల్కొంటుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రశ్నించారు. దేశంలో తరచూ ఇలాంటి రైలు ప్రమాదాలు జరగడం చాలా ఆందోళనకరమని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలో హౌరా–చెన్నై లైన్‌లో రైలు సిగ్నల్‌ను దాటి మరొక రైలును ఢీకొనడంతో అనేక కోచ్‌లు పట్టాలు తప్పాయి. 08532 విశాఖపట్నం–పలాస ప్యాసింజర్ రైలు, 08504 విశాఖపట్నం–రాయగడ ప్యాసింజర్ ఢీకొనడంతో సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగింది. విశాఖపట్నం–పలాస ప్యాసింజర్ రైలు వెనుక నుంచి రెండు కోచ్‌లు, సిగ్నల్‌కు ముందు వెళ్లిన విశాఖపట్నం–రాయగడ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రమాదానికి మానవ తప్పిదమే కారణమని రైల్వే శాఖ వెల్లడించింది. దీనిపై విచారణ జరుగుతోంది. మరోవైపు ఈ రైలు ప్రమాదం తర్వాత, మమతా బెనర్జీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లో పోస్ట్ చేశారు. రైళ్లు ఢీకొనడం, కోచ్‌లు పట్టాలు తప్పడం, కోచ్‌లలో చిక్కుకున్న నిస్సహాయ ప్రయాణికులు ఇలా పదే పదే జరుగుతూనే ఉంది. బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలపాలని, సత్వర సహాయక చర్యలు చేపట్టాలి. తక్షణ దర్యాప్తు కోరారు. రైల్వేశాఖ నిద్రమత్తు నుండి ఎప్పుడు బయటపడుతుంది అంటూ ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఈ రైలు ప్రమాదం చాలా బాధాకరం. ఈ ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను' అని అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్‌లో రాశారు. దేశంలో ఇలాంటి రైలు ప్రమాదాలు పదేపదే జరగడం చాలా ఆందోళన కలిగిస్తోందని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ, "జూన్ 2023లో బాలాసోర్ రైలు ప్రమాదం జరిగిన కొద్ది నెలలకే, ఆంధ్ర ప్రదేశ్‌లోని విజయనగరంలో జరిగిన రైలు ఢీకొనడం వల్ల నేను తీవ్ర మనోవేదనకు గురయ్యాను, నా ఆలోచనలు బాధిత కుటుంబాలతో ఉన్నాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని నేను ప్రార్థిస్తున్నాను. ' అన్నారు.

**Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*,** Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
**Printed at *Panidhar PUBLICATIONS.*** Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, ***Editor: GOSUKONDA PRUDHVIRAJU*,**
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in